తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శుక్రవారం
31 అక్టోబర్ 2025
పేజీలు : 08

# ఓరుగల్లుపై ప్రత్యేక దృష్టి

- నేడు వరంగల్ లో సీఎం ఏరియల్ సర్వే..
- క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని అధికారులకు సూచన
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వ అధికారుల సెలవులు రద్దు
- తుఫాన్ నష్టంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి..
- మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ప్రాణ నష్టం సంభవించకుండా చర్యలు



**వరంగల్ ప్రతినిధి,అక్టోబర్ 30(జనంసాక్షి):** వరంగల్ ఉమ్మడి జిల్లాను మొంథా తుఫాన్ పుట్టి ముంచడంతో నగరవాసులు ఆందోళన చెందుతున్న క్రమంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో మంత్రులు, అధికారులు ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ ప్రజలను ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మొంథా తుఫాన్ సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావుల, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ కలెక్టరేట్ నుండి రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ ఉమారాణి లు, ఎన్ డి ఆర్ ఎఫ్ టి , సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ వీసీ లో సీఎంమాట్లాడుతూ శుక్రవారం వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తామని అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటించి అందుబాటులో ఉండాలన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రయత్నం చేయాలని..ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధంచేస్తున్నామన్నరు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలన్నారు.ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగుండా విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలన్నారు24 గంటలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాలని... అధికారులతో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని...ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి చర్యలు చేపట్టాలని అధికారుల యంత్రాంగానికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



# అన్నదాత ఆగమాగం

- నేలవాలిన వరి పంట
- దెబ్బతిన్న రోడ్లు,
- నేలవాలిన పంటలను పరిశీలించి. రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, అక్టోబర్ 30(జనంసాక్షి) మొంథా తుఫాన్ కారణంగా మండల వ్యాప్తంగా రెండు రోజుల క్రితం కురిసిన ఎడతెరిప లేని వర్షం వల్ల అన్నదాత పరిస్థితి ఆగమైంది. వరి కోతలు, పత్తి ఏరే సమయం కావడంతో వీటిపై తుఫాన్ ప్రభావం పడింది. బుధవారం ఉదయం నుంచి కురిసిన వర్షం వల్ల వరి పంట, పత్తి. మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్న పరిస్థితి ఉంది. గురువారం కూడా పాలకుర్తి. దర్దేపల్లి గ్రామాల లోలెవల్ కల్వర్టుపై నీటి ప్రవాహం ఇంకా కొనసాగుతుం డడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా వల్మిడి, ము త్తారం గ్రామాల మధ్య ఉన్న వంతెన కూడా తెగిపోవడంతో నీటి ప్రవాహం వేగంగా ఉంది. దీంతో పాలకుర్తి, కొడకండ్ల మండలాల మధ్య ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. బమ్మెర, దుబ్బతండా మధ్య లోలెవల్ వంతెన కూడా తెగిపోయింది. దీంతో నీటి ప్రవాహం ఇంకా ఆగలేదు. అయ్యంగారిపల్లి లో కదుదూరి బాబుకు చెందిన ఇంటిగోడ కూలిపోయింది. మండలంలోని అనేక గ్రామాల్లో వందల ఎకరాల వరిపంట నీట మునిగింది. పాలకుర్తికి చెందిన వరె వెంకన్నకు చెందిన 20 ఎకరాల వరిపంట పూర్తిగా నేల రాలింది. దీంతో పెట్టిన పెట్టుబడి అక్కరకు రాకుండాపోతోందని బాధిత రైతు లబోదిబోమంటున్నాడు. ప్రభు త్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం కు చెందిన దైద ఉదయ్ మిగతా 10 లో..



# రైతును ముంచిన మొంథా తుఫాన్

కొత్తగూడ అక్టోబర్ 30 జనంసాక్షి:మొంథా తుఫాను ప్రభావంతో ఏజెన్సీ ప్రాంతంలో భారీ వర్షాలతో రైతన్న ఆరుగాలం పండించిన పంట తడిసి ముద్దయింది.మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఓటాయి, ఎంచగూడ, పోగుళ్ళ పల్లి తో పాటు పలు గ్రామాల్లో విస్తారంగా వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అధికారులు ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది.కొనుగోల కేంద్రాల వద్ద ధాన్యం కుప్పలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి.ఏజెన్సీ ప్రాంతంలో వర్షం తాకిడికి కోతకు వచ్చిన వరి సైతం తడిసి నేల కోరిగింది.రైతులకు తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## వరి ధాన్యం కొనుగోలులో
# అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు

- చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సి. ఎస్.) శశిధర్ రాజు



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, (జనంసాక్షి) :** ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ ప్రక్రియలో అవినీతికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ (సి. ఎస్.) శశిధర్ రాజు తెలిపారు. 2024- 25 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జిల్లాలోని జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు అవకతవకలలో భాగస్వామ్యులైన రామారావు పేట గ్రామంలోని సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, 8 మంది రైతులు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ లపై రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకక జైపూర్ పోలీస్ స్టేషన్ లో 316 క్లాస్ 5, 318 క్లాస్ 4 సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నంబర్ 207/25 నమోదు చేశారని తెలిపారు. ఈ కేసులో 1 కోటి 39 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని, జిల్లాలో 740 ఎకరాలలో 6 వేల 322.6 క్వింటాళ్ల ధాన్యమును 8 మంది రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి 1 కోటి 39 లక్షల రూపాయలు జమ చేసినట్లుగా ఆన్లైన్ ప్యాడి ప్రొక్యూర్ మెంట్ మేనేజ్మెంట్ సిస్టం లో తప్పుడు సమాచారాన్ని నమోదు చేశారని, వీటితో పాటు రవాణా ఖర్చుల కింద 1.90 లక్షల రూపాయల ట్రక్ చిట్టీలు సృష్టించి నమోదు చేశారని తెలిపారు. జైపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ. ఎస్. డి. శ్రీధర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అజయ్ బాబు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతంబిఎస్ఎఫ్ఐ



**పరకాల, అక్టోబర్ 30 (జనం సాక్షి):** ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పరకాల పట్టణంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగిందనీ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్,జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని గురువారం రోజున పరకాల పట్టణంలో ఉన్న డిగ్రీ, పీజీ, ఇంటర్మీడియట్ కాలేజీలను బంద్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కళాశాలలో కోర్సు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండ యజమాన్యం విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్, పట్టణ ఉపాధ్యక్షుడు యశ్వంత్, పట్టణ సహాయ కార్యదర్శి అరుణ్, చంటి పాల్గొన్నారు.

## కోటగుళ్ళలో స్వామివారికి కార్తీక మాస ప్రత్యేక పూజలు

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



**గణపురం, అక్టోబర్ 30 (జనం సాక్షి) :** కార్తీక మాసం ఎంతో పరమ పవిత్రమని భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అడిషనల్ కలెక్టర్ ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరుని వద్ద కార్తీక దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం కూడా కోట గుళ్ళలో కార్తీక పూజలు నిర్వహించామని ఈ సంవత్సరం కూడా స్వామివారిని దర్శించుకున్నామన్నారు. కార్తీకమాసం పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆమె వెంట ఎంపీఓ శ్రీనివాస్ తదితర పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఐఈఈ ఈ జాతీయ సదస్సు ప్రారంభం




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 30 (జనం సాక్షి)** వరంగల్ నగర సమీపంలోని బొల్లి కుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించే ఐ ఈ ఈ ఈ జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది.ఈ సందర్భంగా 256 ఆవిష్కరణల ను 33 ఆన్లైన్ మూడు ఆఫ్లైన్ వేదికల ద్వారా నిర్వహించినట్లు నిర్వాహకులు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలిన్ ఎలక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో నందేపు అఖిల్ మాట్లాడుతూ ఇలాంటి సదస్సులు నిర్వహించడం వల్ల సాఫ్ట్వేర్ విద్యారంగంలో ఏఐ యొక్క ప్రాముఖ్యత ఆవిష్కరణలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో తెలిపారు.ఈ సదస్సులో ప్రొఫెసర్లు షర్మిల, మహిపాల్ రెడ్డి, రేఖ గంగుల, మనోహర్, శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2 కే రన్

### పాల్గొననున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల,ఎమ్మెల్యే బొజ్జు పటేల్

ఖానాపూర్ రూరల్ 30 అక్టోబర్ (జనం సాక్షి):పోలీస్ అమరవీరుల వారోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఆరు గంటలకు స్థానిక సాయి బాబా ఆలయం నుండి కొమురంభీమ్ చౌరస్తా వరకు 2 కే రన్ ఖానాపూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని కావున పట్టణ యువకులు,క్రీడాకారులు, విద్యార్థులు,పట్టణ ప్రముఖులు ఈ 2 కే రన్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అలాగే శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు నిర్వహించే క్రొవతుల ర్యాలీలో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పాల్గొంటారని ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అజయ్ తెలిపారు.

## సోయాలు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి




**సారంగాపూర్,అక్టోబర్30**సారంగాపూర్ మండలం భోరిగామ్ గ్రామంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని మరియు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంబించారు.సోయా కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 5328/- వడ్ల కనీస మద్దతు ధర క్వింటాల్ కు రూ. 2389/-లు ఉందని, రైతులు బయట మార్కెట్లో దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని సూచించారు. అకాల భారీ వర్షాల కారణంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసిపోయి రైతులు ఆందోళన చెందుతున్న సందర్భంగా, ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని, ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి నాయకులు ముత్యం రెడ్డి, మేడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మండల అధ్యక్షులు నరేష్, మండల సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, కేవ్లా నాయక్, ప్రకాష్, దావోజి నాయక్, నారాయణ, జమాల్ , మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, విజయ్,మధు, రాజారెడ్డి, గణపతి, రంజిత్, మండల నాయకులు పోతన్న , చెన్న రాజేశ్వర్, గద్దర్, లక్ష్మణ్, ఉదయ్ సింగ్, జగదీష్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి నేలమట్టమైన వరి పంటలు



### భీమదేవరపల్లి మండల రైతులు ఆందోళనలో

**భీమదేవరపల్లి:అక్టోబర్ 30(జనం సాక్షి)** మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం రైతులను కంటతడి పెట్టించింది.బుధవారం రాత్రి కురిసిన వర్షంతో పలు పంటలు నీట మునిగిపోయాయి.కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు నేలమట్టమవ్వగా, ఈదురు గాలులకు పత్తి పంటలు కొట్టుకుపోయాయి. కొప్పూరు, విశ్వనాథ్కాలనీ, బొల్లోనిపల్లి గ్రామాల్లో విస్తారంగా వరి పంటలు నాశనం అయ్యాయి. పంటను చూపిస్తూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.బొల్లోనిపల్లి గ్రామంలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.సమీప వాగులో ఆరబోసిన వరి ధాన్యం ప్రవాహంలో కొట్టుకుపోయింది. ముల్కనూర్ గ్రామానికి చెందిన కూన రాజు, గట్ల నర్సింగాపూర్ గ్రామ శివారులో కౌలుకు తీసుకున్న పొలంలో వ్యవసాయం చేస్తూ పెద్ద నష్టాన్ని ఎదుర్కొన్నాడు. ఇటీవల కోసిన పత్తిని అమ్మకానికి సిద్ధం చేసుకున్న రాజు,వాగు ఉధృతితో 40 క్వింటాళ్ల పత్తి వరదలో కొట్టుకుపోయిందని తెలిపారు.బొల్లోనపల్లి,మల్లారం, వీరభద్రనగర్ గ్రామాలకు వాగు ఉధృతితో బుధవారం నుండి గురువారం మధ్యాహ్నం వరకు రాకపోకలు నిలిచిపోయాయి.చేతికి వచ్చిన పంటలు నీటమునిగి నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మా కష్టం అంతా వృథా అయిందిఅని ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన మమ్మల్నిప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే రేవూరి ముందు చూపుతో పరకాలకు తప్పిన ముప్పు



పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్.

**పరకాల, అక్టోబర్ 30 (జనం సాక్షి):** పరకాల శాసనసభ్యులు రేవూరీ ప్రకాశ్ రెడ్డి ముందు చూపుతో పరకాల పట్టణానికి మోంథా తుఫాను వల్ల నష్టం వాటిల్ల లేదని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల పట్టణంలో లోతట్టు ప్రాంతాలను కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి గురువారం రోజున పరిశీలించారు. లోతట్టు ప్రాంతాలైన శ్రీనివాస కాలనీ, మమతా నగర్, ఆంధ్ర బ్యాంకు, సిఎస్ఐ కాలనీలు, భూపాలపల్లి రోడ్డు లోని ఎం ఆర్ రెడ్డి కాలేజ్ ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ రేవూరి ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే మొదటగా పరకాల పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను చక్కదిద్దారడానికి కృషి చేశారని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే రోడ్లు, కాలనీలు నీట మునిగేవని విమర్శించారు. పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పలు వాటిల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారని, సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి 30 కోట్లతో పలు వార్డులలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ డ్రైనేజీ వ్యవస్థ వలన భారీ తుఫాను దాటికి పరకాల పట్టణం తట్టుకొని నిలబడిందని వివరించారు. దెబ్బతిన్న ఇళ్ళను పరిశీలించిన అనంతరం బాధితులకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మడికొండ శ్రీను, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్,దార్న వేణుగోపాల్, మంద నాగరాజు, బొమ్మకంటి రుద్రమ చంద్రమౌళి, బొచ్చు మోహన్, సూదమల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

**బసన్నపేట అక్టోబరు 30 (జనంసాక్షి):** బుధవారం మొంత తుఫాను వల్ల నష్ట పోయిన పత్తి వరి రైతులను ఆదుకోవాలని సిపిఎం బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం బృందం పత్తి వరి ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పత్తి పూర్తిగా తడిసి తీయలేని పరిస్థితి ఏర్పడిందని అలాగే కోతకొచ్చిన వరి పూర్తిగా నేలకొరిగిందని ఐకెపి సెంటర్లలో రైతుల పోసినటువంటి వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వ అధి కారులు కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు తగినటువంట వరి ధాన్యం సంచులను వెంటనే అధికారులు అందించి కొనుగోలు చేయాలని కోరా రు. నేలకొరిగిన పంటలను వ్యవసాయ అధికారులు సందర్శించి అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలన్నారు.వరి పత్తి రైతులను ప్రభుత్వం ఆ దుకో వాలని లేనిచో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భన కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడెం రాములు. మినలాపురం ఎల్లయ్య.బైరగోని బలరా ములు. రామగళ్ళ అశోక్. గంగరబోయిన సమ్మయ్య. బోడపట్ల బాల రాజు. ఎడబోయిన రవీందర్ రెడ్డి. ఆగ్రమాజు రాములు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**సారంగాపూర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్ర ంలో గురువారం నిర్మల్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుం దని చెప్పి ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయిందని కళ్యాణ లక్ష్మి లక్ష తో పాటు తులం బంగారం ఇచ్చారా అని ప్రశ్నించారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో కూడా ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగా విఫలం అవుతుంది మనం చూస్తూనే ఉన్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు మైత్రి ఫౌండేషన్ సేవలు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లో తుఫాన్ తాకిడికి వరద నీటిలో మునిగిన గృహవాసులకు కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆశ్రయం కలిగించారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు తరలించి నటువంటి ఎస్డిఆర్ఎఫ్ బృందాలకు గురువారం ధర్మారంలోని మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆహార పదార్థాలను అందించారు. అదేవిధంగా 200 మంది వరద బాధితులకు కూడా ఆహారంతో పాటు దుప్ప ట్లను అందించారు.ఈ కార్యక్రమంలో బట్టు రాజు, వంశీ, శరత్, క్రాంతి ,వరుణ్ ,హరీష్, బాచి పాల్గొన్నారు.

## గుడుంబా నిషేధిత, గ్రామంగా ఏర్పాటు



**పెంచికల్ పేట్ అక్టోబర్ 30, (జనంసాక్షి):** మండల ంలోని అగర్ గూడా, గ్రామానికి చెందిన, యువ కులు, మహిళలు, గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగిందని, తమ గ్రామం లో ఎవ్వరైనా, నాటుసారా గుడుంబా తీసి,అమ్మరాదని, గ్రామంలోని ప్రజలం దరూ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, ఈ నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉండాలని, ఎవరైనా నిర్ణయానికి దిక్కరించి ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని గ్రామస్తులు తెలిపారు.

### బాధిత కుటుంబాలకు


## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



**పరకాల రూరల్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** పరకాల పట్టణానికి చెం దిన బిఆర్ఎస్ నాయకులు ఏకు కార్తీక్ తండ్రి శంకర్, పరకాల మం డలం కామారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బరిగల రాజయ్య లు ఇటీవల మృతి చెందగా, గురువారం రోజున పరకాల మాజీ శాసన సభ్యుడు చల్ల ధర్మారెడ్డి వారి కుటుంబాలను పరామర్శించారు. అనం తరం మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తల కుటుంబాలను ఎల్లవేళలా కాపాడుకుం టామ ని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువులకు చేయూత

### నాచారం గ్రామస్తుల విరాళాలు



**మల్హర్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మండలం లోని నాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ యాకూబ్ పాషా కుమార్తె షేక్ అస్మా తపస్సు కి ఎంబిబిఎస్ సీటు వచ్చిన సందర్భంగా చదువు ఖర్చు కోసం గ్రామస్తులంతా కలిసి 22వేలు జమ చేసి ఆ చెక్కును మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి,మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మంథని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, నాచారం మాజీ సర్పంచ్ కాసాని రామయ్య, శ్రీశైలం,కుమ్మరి సది, పాల్గొన్నారు.

## నవంబర్ 2న సాఫ్ట్ బాల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

**నెరడిగొండ అక్టోబం 30 (జనంసాక్షి):** వచ్చే నెల ఆదివారం 02/11/2025 న సీనియర్ మహిళలు,పురుషుల సాఫ్ట్ బాఓల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీ లను నేరడిగొండ మండలంలో స్థానిక జెడ్పిఎస్ఎస్ మైదానంలో నిర్వహిస్తు న్నట్లు జిల్లా అధ్యక్షులు జాదవ్ అనిల్ ఎమ్మెల్యే ప్రధాన కార్యదర్శి గస్కంటి గం గాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం రోజున వారు విలేకరులతో మా ట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు నాలుగు ఫోటోలతో తీసు కొ ని రావాలని ఆర్గనైజర్ సెక్రెటరీ ఎస్.కె అఖిల్ ఫిజికల్ డైరెక్టర్,కోచ్ రాదే శ్యం ఎన్ఐఎస్ కోచ్ ఓరగంటి అఖిల పిఈటి లకు రిపోర్టు చేయగలరని, మి గతా సమాచారం పోన్ నంబర్ 9000565142ను సంప్రదించాలని పేర్కొన్నారు.

### భీమదేవరపల్లిలో విషాదం

## కల్వర్టులో పడి వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి అక్టోబర్ 30 (జనంసాక్షి):** మెంథా తుఫాన్ ప్రభావంతో మం డలంలో కురిసిన భారీ వర్షం దుర్ఘటన చోటుచేసుకుంది.కొత్తపల్లి గ్రామానికి చెందిన అప్పని నాగేంద్రం (58) కల్వర్టులో జారి పడిపోవడంతో మృతి చెం దారు. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొం డలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేసే నాగేంద్రం బుధవారం రాత్రి విధులు ముగించుకొని స్వగ్రామమైన కొత్తపల్లికి బయలుదేరారు.ఆ సమయంలో కురుస్తున్న వర్షం కారణంగా గ్రామానికి వెళ్లే కల్వర్టు జలమయమైంది. వాన తగ్గకపోవడంతో ఎలాగైనా దాటిపోవాలని ప్రయత్నించిన నాగేంద్రం దారి కనిపించకపోవడంతో నీటిలో కొట్టుకుపోయారు. అనంతరం ఆయన మృత దేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతుడికి భార్య అనిత,ఇద్దరు కుమా రులు ఉన్నారు.మృతుడి భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముల్కనూర్ ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**పరకాల రూరల్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** పరకాల మండలంలోని వివిధ గ్రామాల్లో తుఫాన్ దాటికి నష్టపో యిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి పరకాల రూరల్ మండల అధ్యక్షుడు కాసగాని రాజకుమార్ డిమా ండ్ చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ తుఫాన్ కారణంతో భారీ వర్షాల వల్ల మండలంలో వరి పంట నేల రాలిందని, పత్తి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని అన్నారు. బిజెపి కార్యకర్తలు మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భ ంగా ఆయన కోరారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను

## వెంటనే విడుదల చేయాలి

### ఏబీవీపీ హాస్టల్ కన్వీనర్ రాజ్ కుమార్



**చిట్యాల, అక్టోబర్ 30 (జనంసాక్షి):** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏబీవీపీ నగర కార్యదర్శి అజయ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన వినూతన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేల్పుల రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీ స్టాల్, కూరగాయలు, మెకానిక్ పనిచేస్తూ నిరసన తెలిపారు .అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్ రాక ఫీజు కట్టలేక యాజమాన్యుల ఒత్తిడితో నలిగిపోతున్నారని తెలిపారు. పెండింగులో ఉన్న 8300 కోట్ల బకాయిలు విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపి ఆందోళన ఉధృతం చేస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కృష్ణ, శశి వర్ధన్, అనూప్, జస్వంత్, అజయ్, రజనీకాంత్ పాల్గొన్నారు.

## రైతులకు కన్నీరు మిగిల్చిన మొంథా

### నేలకొరిగిన వేల ఎకరాల పంట



**గంగారం అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుపాను ప్రభావంతో గంగారం మండలంలో భారీ వర్షం కురిసింది . ఈ భారీ వర్షాల కారణంగా వందల ఎకరాల్లో వరి పంట నేలకొరిగాయి. అనేక చోట్ల రోడ్లు జలమయ మయ్యాయి. ఏకధాటిగా గాలులు వర్షం కురవడం వలన రహదారిపై వృక్షాలు విద్యుత్ తీగలు నేలకొరిగే పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటిని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తొలగిస్తున్నారు. ఈ తుఫాను ప్రభావం వలన వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి బ్రిడ్జిలపై పైనుంచి ప్రవాహం ఉధృతంగా ప్రవహించాయి. కానీ రైతులకు చేతికి అందిన పంట నేల పాలు కావడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో మస్తాపానికి గురవుతూ గుండెలు బాదుకుంటున్న దీనస్థితి మండల వ్యాప్తంగా ఏర్పడ్డది ప్రభుత్వం సంబంధిత శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## అధిక వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులు



**చిట్యాల,అక్టోబర్ 30 (జనంసాక్షి):** మండల కేంద్రంలో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి వందల ఎకరాలలో పత్తి పంట నెలకు ఒరగడం పూత రాలిపోవడం కాయ రంగు మారడం వంటివి జరగడంతో దిగుబడి తగ్గుతు దని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరం ఎకరాకు 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది కాని ఇప్పుడు మాత్రం మూడు నుండి నాలుగు క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉందని పత్తి రైతులు అంటున్నారు. కాబట్టి మండలంలోని గ్రామాల్లో వందల ఎకరాల పత్తి పంట పైనే అత్యధిక ప్రభావం పడింది. అందుకని తక్షణమే పంట నష్టాన్ని సర్వే చేసి,ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలి. ఈ వర్షా బావపరిస్థితుల దృష్ట్యా, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు, కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతామని. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

## నీల్వాయి ఎస్సైగా జగదీశ్వర్ రెడ్డి



**బెల్లంపల్లి, అక్టోబర్ 30, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజక వర్గం వేమనపల్లి మండలం నీల్వాయి ఎస్సైగా గురువారం జగదీశ్వర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో నీల్వాయి ఎస్సైగా పనిచేసిన కోటేశ్వరరావు బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మ హత్య ఉదంతంలో రామగుండం పోలీస్ కమిషనర్ కు అటాచ్ చేయగా, నీల్వాయి నూతన ఎస్సైగా జగదీశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జగదీశ్వర్ రెడ్డిని నీల్వాయి పోలీస్ సిబ్బంది అభినందించి, స్వాగతం పలికారు. ఈసందర్భంగా నూతన ఎస్సై జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు కాపాడుతానని, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతనని, నాటుసారా, గుడుంబా అరికడతానని, పేకాట, జూదం లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్మూలిస్తానని అన్నారు.

# నీట మునిగిన వరంగల్ ఎస్ఆర్ఆర్ తోట


- ఇండ్లలో తడిసిన నిత్యవసర వస్తువులు
- ఖరాబ్ అయిపోయిన పలు వాహనాలు
- సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్న కాలనీవాసులు





**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** తుఫాన్ కారణంగా భారీగా కురిసిన వర్షాలకు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని అండర్ రైల్వే గేట్ 32, 33 డివిజన్లోని ఎస్ఆర్ఆర్ తోటలో పూర్తిగా నీళ్లు నిలిచి గృహవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పుట్నాల మిల్లు, దాసరివాడ ,నాగమయ్య గుడి, సి ఆర్ నగర్ మొదలైనటువంటి లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు చేరడంతో ఇళ్లలోకి నీరు రావడం గృహవాసులు తమ గృహాలను ఖాళీ చేసి వెళ్లిన పరిస్థితి ఏర్పడింది ప్రధానంగా ఎగువ భాగంలో ఉన్నటువంటి రంగసాయిపేట, ఉరుసు ప్రాంతాల నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహించడం తోపాటు బొంది వాగు ద్వారా పోయే నీరు స్లోయింగ్ ఎక్కువ ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతంలోకి చేరడంతో ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి కాలనీలోకి నీరు చేరి గృహవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నీరు ఇండ్లలోకి చేరడంతో తమ నిత్యవసర సరుకులతో పాటు మొదలైన వస్తువులు తడిసి తమకు నష్టం జరిగినట్టు గృహవాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్ని సంవత్సరాలలో ఎప్పుడు రానంత వర్షం రావడం వల్ల తమకు ఈ సమస్య ఏర్పడినట్టు కాలనీవాసులు తెలిపారు. మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలో నీళ్ల నిలవకుండా ఉండేలా శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని కోరుతున్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతంలోని మినీ రైల్వే బ్రిడ్జి హంటర్ రోడ్డు బిఆర్ నగర్ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా నీరు చేరడంతో అక్కడి కాలనీవాసులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలనీలో ఇబ్బందులు పడుతున్నటువంటి గృహవాసులను సురక్షిత ప్రాంతాలైనటువంటి కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాత్కాలిక ఆవాసం కల్పించారు. వారికి ఆహార పదార్థాలను కూడా సంబంధిత శాఖ సిబ్బంది అందించారు.

# యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**మహా ముత్తారం అక్టోబర్ 30 (జనంసాక్షి):** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ,TPCC ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు, గ్రామ శాఖ కమిటీ ఎన్నిక చేశారు . గురువారం మండలంలోని పెగడపల్లి గ్రామ శాఖ నూతన గ్రామ కమిటీనియువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్, వంశి రాజ్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నిక చేశారు. నూతన కమిటీలో అధ్యక్షులు జాటోత్ వినోద్, ఉపాధ్యక్షులు గుజురోత్ అనిల్,ప్రధాన కార్యదర్శి చేన పూరి రాకేష్,కార్యదర్శి పుల్యాల నాగరాజు, కోశాధికారి జాటోత్ రవి,అధికార ప్రతినిధి గుగులోతు అరుణ్,ప్రచార కమిటీ కన్వీనర్ కత్తర్ల రాజన్న లను ఎన్నిక చేస్తూ మరియు గ్రామ సోషల్ మీడియా వావిళ్ళ రవి, నీ ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా జాటోత్ వంశీరాజ్ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలతో ముందంజలో ఉండాలని ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ ఎంతగానో తోడ్పడాలని వారు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలతో గ్రామ శాఖ కమిటీ ముందుకు సాగాలని కమిటీకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,AMC డైరెక్టర్ రాజారాం నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు రామగిరి రాజయ్య , గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వావిళ్ల మధుకర్, నాయకులు గుగులోతు లచ్చిరాం నాయక్, పులియాల రాజు, వావిళ్ళ పోశయ్య, పోరిక మోతిలాల్,యువజన కాంగ్రెస్ నాయకులు, ముక్తోత్ సునీల్, గుగులోత్ అమర్ నాయక్, జాటోత్ తనిల్, రామగిరి రాజు, పుల్యాల రాంబాబు, భానోత్ ఆరుణ్, జాటోత్ వసంత్, అజ్మీర ప్రకాష్, బానోత్ రాజేందర్, గుండాల అజయ్, పుల్యాల ప్రభాకర్, వాంకుడోత్ పున్నం, భూఖ్య రాజకుమార్, కోర్ర జగ్గరం, తై నేని రాజకుమార్, జాటోత్ రఘురాం, రాళ్ల బండి,నాగరాజు, పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 30, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద గురువారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉం దని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భం గా 2012 ఏప్రిల్ 13న ప్రారంభించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు దాతల కోరిక మేరకు 370వ సారి ఈరబత్తుల ప్రవీణ్ కుమార్ జయంతి సందర్భంగా యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ ఆఫ్ బెల్లంపల్లి వ్యవస్థాపకుడు ఈరబత్తుల ప్రవీణ్ కుమార్ పవర్ బెల్లంపల్లి ద్వారా సేవా కార్యక్రమాలు, సోషల్ మీడియా ద్వారా బెల్లంపల్లి సమాచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా తెలి పిన వ్యక్తి జయంతి సందర్భంగా ప్రవీణ్ జ్ఞాపకార్థం ఆయన మిత్రులు ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారని వివరించారు. ఈకార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, మిత్రులు, అమ్మబడి ఎన్జిఓ హనుమండ్ల మధుకర్, జనహిత సేవా సమితి ఉపాధ్య క్షుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు బిమిని కనకయ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.

## పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేసిన

## జిల్లా న్యాయమూర్తి నిర్మల గీతాంబా

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** భారీ వర్షం కారణంగా వరదల్లో చిక్కుకుపోయిన వరంగల్ నగరంలోని కరిమాబాద్ బిఆర్ నగర్ ప్రాంత వాసులే కాకుండా వరంగల్ హంటర్ రోడ్డు మొదలైన ప్రాంతాల్లో నీళ్లలో ఉన్న గృహవాసులకు కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు రామన్నపేట ప్రాంతాల్లో సంబంధిత అధికారులు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వారికి గురువారం వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ మొత్తం 800 ప్యాకెట్ల పులిహోర ప్యాకెట్లతోపాటు 1000 లీటర్ల వాటర్ కూడా వరద బాధితులకు అందించారు. అంతకుముందు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వరద బాధితుల కోసం 20 లీటర్ల పాలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ సాయికుమార్తో పాటు వరంగల్ మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలి

**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్న రాథోడ్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలో ఉన్న విద్యాసంస్థల బంద్ విజయవంతంగా కొనసాగింది. బంద్ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జన గామ జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్న రాథోడ్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న ఫీజురియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థు ల భవిష్యత్తుల తోటి చెలగాటంఆడుతుందనిఅన్నారు. బకాయిలో ఉన్న 8500 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ని తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుబకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వాలని సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజులు డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠినచర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయకపోతే భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో రాబోయేరోజుల్లో చలోసెక్రెటరీ ముట్టడి, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎంపీల




ఇండ్లముట్టడికి సిద్ధమని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల మీద సవతి తల్లి ప్రేమను వీడిచే విద్యార్థులకు బంగారు భవిష్యత్తులను నాశనం చేయకుండా విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదలచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తును కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, సందీప్, హరికృష్ణ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రూరల్,అక్టోబర్ 30 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలానికి చెందిన 44 మంది,నర్సాపూర్ 'జి' మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి,నాయకులు ముత్యం రెడ్డి,సత్యం చంద్రకాంత్, కరిపే విలాస్,నర్సారెడ్డి, నరేందర్, వీరేష్, శైలేశ్వర్,ఉమాశంకర్, శ్రీకాంత్ రెడ్డి,రాజలింగం పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళా మృతి



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు కు చెందిన బూర్ల రజిత (35) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందడం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చాగల్లు కు చెందిన బూర్ల రజిత గురువారం ఉదయం ఇంటి ముందు రేకుల కింద ఉన్నటువంటి ఏ వైర్ పై బట్టలు ఆరవేయడానికి వెళ్లగా బుధవారం రాత్రి కురిసిన వర్షానికి జెవైరు పై విద్యుత్ సర్వీస్ వైరు పడి కరెంట్ పాస్ కావడంతో అట్టి వైరుని చూసుకోకుండా జై వైరు పై బట్టలు ఆర వేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందడం జరిగిందని తెలిపారు. మృతురాలి భర్త బూర్ల సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగిందని తెలిపారు.

## ఆశ్రయం పొందుతున్న బాధితులకు మౌలిక వసతులు కల్పించాలి

- కమిషనర్తో కలిసి హనుమకొండలోని పునరావాస కేంద్రాల సందర్శన



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 30 (జనంసాక్షి):** వరద ప్రభావం వల్ల హనుమకొండ వరంగల్ ప్రాంతాలలో బల్దియా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులకు మౌలిక వసతులు అందించాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. గురువారం హన్మకొండ పరిధి లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలైన గోపాల్ పూర్, అమరావతి నగర్ సమ్మయ్య నగర్, టివి టవర్ కాలనీ, శాంతి నగర్, వాజ్ పేయి కాలనీ ప్రాంతాల్లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్తో కలిసి సందర్శించి బాధితులకు బరోసా కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తుఫాన్ దృష్ట్యా బల్దియా పరిధిలో హనుమకొండలో 4 వరంగల్ పరిధిలో 9 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 3 వేల మంది బాధితులకు మంచి నీరు ఆహారం తో పాటు రక్షణ కోసం దుప్పట్లను మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేశామని వరద ఉధృతి పూర్తి గా తగ్గిపోయేవరకు గృహాలకు వెల్లవద్దని ప్రభుత్వ పరం గా అన్ని వసతులు అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ కుమార్, సోధా కిరణ్, ఎస్ ఈ సత్యనారాయణ, సిఎంహెచ్ఓ డా.రాజా రెడ్డి, ఈ ఈ రవికుమార్, డి ఈ రోజా రాణి పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్30, (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నిర్మల్లో గురువారం జాతీయ సేవా పథకం యూనిట్-II ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిం చారు. విద్యా ర్థులు కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేస్తూ సాంస్కృతిక కార్యక్ర మాలతో అలరించారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ యూ.గంగాధర్ జాతీయ సేవా పథకం ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ జి. అర్చన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం, సేవా మనసు పెంపొందించడంలో ఈ కార్యక్ర మాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వాలి


- బిఆర్ఎస్, సిపిఎం పార్టీల డిమాండ్



**పాలకుర్తి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ వల్ల నష్టపో యిన పంటలకు ఎకరానికిరూ.50 వేలు పరిహారం ఇవ్వాలని. టిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్. సీపీఎం మండల కార్యద ర్శి మాచెర్ల సారయ్య, జిల్లా కమిటి సభ్యుడు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బొమ్మెర. గూడూరు ఈరవెన్ను వావిలాల గ్రామాలలో పంట పొలాలను వేరువేరుగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, పత్తి పంటలు ఏరే సమయానికి వచ్చాయని తుఫాన్ వల్ల ఆరు నెలల నుంచి పండించినపంటంతా నీటి పాలైం దని దీంతో అన్నదాతలు అగమయ్యే పరిస్థితి ఉందని వెంటనే ప్రభుత్వం రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్ట పరిహారం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నల్ల నాగిరెడ్డి. కారు పోతుల వేణు. కరుణాకర్ రెడ్డి. సిపిఎం నాయకులు బెల్లీ సంపత్, కుమార్, రమేష్, వెంకన్న, ఉన్నారు.

## మొంథా తుపాన్తో నష్టపోయిన పంటలు దెబ్బతిన్న రోడ్లు, మత్తడి పడ్డ చెరువులు

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో బుధవారం కురిసిన మొంథా తుపాన్తో వరి, మొక్క జొన్న, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షం కారణంగా రోడ్లు తెగి దెబ్బతిన్నాయని,



రిజర్వా యర్లు, చెరువులు మత్తల్లు పడి వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చేతికందిన వరి ధాన్యం కల్లాలలో వర్షం కారణంగా తడిసి ముద్ద కావడంతో రైతులు తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు బోరున విలపించారు. మొంథా తుపాన్తో గ్రామాలలో తీవ్ర నష్టం జరిగింది. మొంథా తుపాన్తో నష్టపోయిన వరి, మొక్కజొన్న,పత్తి పంటలకు ఎకరానికి 50వేల నష్టపరి హారం చెల్లించాలని, దెబ్బతిన్న రోడ్లను వెంటనే బాగు చేయించాలని, పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలు పార్టీల నాయకులు, రైతు సంఘం నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

## షిరిడీకి పాదయాత్రగా బయలుదేరిన భక్తులు

### - సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**నిర్మల్ రూరల్,అక్టోబర్ 30 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని గండి రామన్న సాయిబాబా ఆలయం నుండి గురువారం పలువురు భక్తులు షిరిడీకి పాదయాత్రగా బయలుదేరారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మొత్తం15 మందితో కూడిన బృందం 15 రోజులపాటు కాలినడకన వెళ్లి షిరిడిలోని సాయినాథుని దర్శించుకుంటుందని ఏర్పాట్లను పర్యవేక్షించిన సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గత11 ఏళ్లుగా ప్రతి సంవత్సరం దత్త జయంతిని పురస్కరించుకొని ఈ పాదయాత్రను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి తోపాటు సాయి దీక్ష సేవా సమితి సభ్యులు జొన్నల మనోహర్, జిందం గోవర్ధన్,ఉప్పుల నందు, కోలశంకర్,శ్రీనివాస్,ప్రకాష్ గౌడ్, రాజేష్,జైపాల్ రెడ్డి, కొప్పుల లక్ష్మణ్, పరమేశ్వర్,రాజు,కళ్యాణి, లక్ష్మి, నవ్యశ్రీ,శకుంతల తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సింగరేణి కమ్యూనిటీ హాల్ కోర్టుకు ఇవ్వకూడదని మెమోరండం అందజేసిన టీబీజీకేఎస్



**భూపాలపల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియాలో గల సింగరేణి కమ్యూని టీ హాల్ కోర్టుకు ఇవ్వకూ డదని ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఎస్ఓటుజిఎం కవింద్ర కు టీబీజీకే ఎస్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో మెమోరండం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సింగరేణి కార్మికుల పిల్లల పెళ్లి చేద్దామన్న ఇతర ఏ వేడుకలు అయినా కార్మికులకు నిర్వహించుకుందామనుకున్నా సమయంలో లేక ప్రయివేట్ పంక్షన్ హాల్ కు లక్షలు కడుతున్న కార్మికుల జేబులకు చిల్లులు పడుతున్నాయి ఆర్థికంగా నష్టపోతున్నారు ఈ బాధలు అధికారులకు రాజకీయ నాయకులకు కనపడు టలేదా కోర్ట్ కు గాని ఇతర ప్రభుత్వ సంస్థలకు గాని ఇస్తే టీబీజీకేఎస్ అడ్డు కుంటుందని కార్మికులకు అన్యాయం జరుగుతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## కొనుగోలు కేంద్రంలోకి నీళ్లు ఆందోళనలో మహిళ సంఘం సభ్యులు



**రాయపర్తి,అక్టోబర్ 30( జనంసాక్షి):** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు వేలాది రూపాయలు వెచ్చించి భూమి చదును చేసుకున్నాం.కావాలని ఇందులోకి నీటిని పంపించి బురద మయంగా మార్చారని మహిళ సంఘం సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన సిరి గ్రామైక్య సంఘానికి ధాన్యం కొనుగోలు నిర్వహణ అప్పగించి ఇటీవల ప్రారంభం చేశారు.సంఘం సభ్యులు ఓ రైతుకు చెందిన భూమిని కౌలుకు తీసుకొని చదును చేయించారు.ఈ క్రమంలో చెరువు కట్టకు గండి పెట్టడంతో చదును చేసిన భూమి పూర్తిగా బురద మయంగా మారింది.దింతో తాము తీవ్రంగా నష్ట పోవాల్సిన పరిస్థితి నెలకొందని సిరి గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు చిమ్మ రజిత,కార్యదర్శి కొండగడుపుల సమ్మక్క,ఉపాధ్యక్షురాలు సరిత,సహాయ కార్యదర్శి ఉమా,ఆందోళన వ్యక్తం చేశారు.రెవిన్యూ అధికారుల అనుమతి లేకుండానే కావాలని ఈ ప్రాంతంలో చెరువు కట్టకు గండి పెట్టారని తాము నష్టపోవాలని చుసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్30(,జనంసాక్షి)** దిలావర్ పూర్ మండల కేంద్రంలో దిలావర్ పూర్ మండలానికి చెందిన (44) మంది లబ్ధిదా రులకు, నర్సాపూర్ మండ లానికి చెందిన (8) మంది లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కులను బీజేఎల్పీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు కళ్యాణ లక్ష్మి షాదీ ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రత్నా కళ్యాణి, ఆయా నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పంపిణీ చేశారు.అనంతరంనిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్మల్ పట్టణం లోని 172 మంది లబ్ధిదారులకు, నిర్మల్ రూరల్ మండలంలోని 7 లబ్ధిదారులకు, లక్ష్మణ్ చందా మండలంలోని 33 లబ్ధిదారులకు, మామడ మండలంలోని 60 లబ్ధిదారులకు, సొన్ మండలంలోని 1 లబ్ధిదారులకు బీజేఎల్పీ నేత మండలాల తహసిల్దార్ లు, పట్టణ, మండలాల బీజేపీ నాయకులు సత్యం చంద్రకాంత్, వీరేశం,సుంకర సాయి, కార్తిక్, మెడిసెమ్మె రాజు,ఎడిపెల్లి నరేందర్ ,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసి ముద్దని వరి ధాన్యం



**ఖానాపూర్ అక్టోబర్ 30 (జనం సాక్షి)**మొథా తుఫాను ప్రభావం తెలంగాణ ప్రాంతంలో చూపిన నేపథ్యంలో ఖానాపూర్ మండలంలో కురిసిన భారీ వర్షాలకు రైతులు పండించిన పంట ధ్వంసం అయింది. వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పోసిన వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయింది. మండలంలోని పలు గ్రామాలలో కోతకు సిద్ధంగా ఉన్న వరి మూర్తిగా నేలకొరిగి రైతులను కన్నీటముంచేసింది. వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ప్లాట్ ఫారం సరిగా లేని కారణంగానే తమ ధాన్యం పూర్తిగా వర్షానికి తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని కొమురం భీమ్ చౌరస్తా నుండి తర్లపాడు వెళ్లే ప్రధాన రహదారి కోతకు గురై ప్రమాదకరంగా మారింది. కాగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తడిసి ముద్దయిన వరి ధాన్యం రైతులను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పడిగల భూషణ్ పరామర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సాధ్యమైనంత త్వరగా వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. అలాగే తహసిల్దార్ సుజాత రెడ్డి ఎంపీడీవో రమాకాంత్, ఎం పి ఓ రత్నాకర్ రావు లతో కలిసి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పంట నష్ట%శీ% తీరును పరిశీలించి ప్రజలకు తగు సూచనలు చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఇంటింటికి తిరిగారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ షేక్పేట లోని 35, 36, 37, 38 పోలింగ్ బూత్(హజీజ్ బాగ్, అరవింద్ నగర్ కాలనీ)లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరుపున భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి హక్కులను కాపాడేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడు ముందు వరుసలోనే ఉంటుందన్నారు. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల వారిని సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన వర్గానికి చెందిన సోదరుడు నవీన్ యాదవ్ కు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా చేస్తాడని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుసేన్, పిసిసి సభ్యుడు చల్లూరి మధు తదితరులు పాల్గొన్నారు.

## మొంత తుఫాన్‌తో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### బాధిత రైతులకు తక్షణమే ఎకరాకు రూ. 25 వేలు అందించాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, అక్టోబర్ 30 (జనం సాక్షి):** మొంత తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనిబాధిత రైతులకు తక్షణమే ఎకరాకు రూ. 25 వేలు అందించాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం చెన్నారావుపేటమండలంలోని పలు గ్రామాలలో మొంత తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పెద్ద మొత్తంలో రైతుల పంటలు దెబ్బతిన్నాయన్నారు. చేతికి అంది వచ్చిన పత్తి, మొక్కజొన్న, వరి పంటలు నీటిపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు .వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పంటల పై సర్వే చేయించి రైతుకు ధైర్యం కల్పించాల్సిన ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, వ్యవసాయ అధికారులు రైతులను పట్టించుకో కపోవడం శోచనీయమని అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి అధికారులచే సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, జున్నుతుల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మండల నాయకులు ములుక సాంబయ్య కవి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్, నాగేశ్వర్, వడ్డె శంకర్, చింతం సతీష్, వడ్డె రమేష్, పాల్గొన్నారు.

# పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి

### తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 30, (జనంసాక్షి)**పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, నల్ల బడిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని, షరతులు లేని తడిసిన వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని , కొనుగోలు సెంటర్లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, తుఫానుకు నష్టపోయిన రైతాంగానికి పత్తి ఎకరాకు 60,000 లు ఇవ్వాలని %జూ× (మీ%న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు . గురువారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స భవన్ లో %జూ× (మీ%) డెమోక్రసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ......రైతే రాజు అంటూ, రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతాంగం నడ్డి విరుస్తున్నారని అన్నారు. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతు పండించిన పత్తి వర్షాల కారణంగా నల్లబారి పోతుంది. దీని సాకుగా చూసుకొని సీసీఐ సెంటర్లు పత్తి నల్ల మారుతుంది. ఇందులో తేమ శాతం ఎక్కువ ఉంది అని కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు పెడతున్న ఉన్నారు. అకాల వర్షాలతో పత్తి వేపు సరిగ్గా రాక పంట నష్టపోయిన రైతులు పెట్టిన పెట్టుబడి రాక రైతులు ఆవస్తాలు పడుతున్న పరిస్థితి ఉంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని సెంటర్లలో రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూసి పత్తికి వెంటనే కొనుగోలు చేయాలని కోరారు. వర్షాల కారణంగా వరి ధాన్యం తడిసి మొలికెత్తే పరిస్థితి ఉంది. ప్రభుత్వం స్పందించి కావాల్సిన మౌలిక సౌకర్యాలు కొనుగోలు సెంటర్లలో కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. కనీసం కొనుగోలు చేసే సెంటర్ లలో పంటకు రక్షణ కల్పించలేకపోతున్నారని దుయ్యబెట్టారు. రైతులు అమ్మిన పంటలకు 48గంటలలోవారి అకౌంట్ లో డబ్బులు వచ్చేవిధంగా చేయాలి.కానీ అధికారుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప, పాలకుల చేతలు గడప దాటడం లేదని ఎద్దేవ చేశారు. ఐకెపి సెంటర్స్ లలో దాన్యం తడవకుండా తాట్ పత్రిలు అందిచాలని డిమాండ్ చేశారు. రైతుల కు కావలసిన అన్ని రకాల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లో నిబంధనలు పాటించాలి. కనీసం టోల్ ఫ్రీ సిస్టం పెట్టాలి అని తెలిపారు.లేనియెడల పెద్ద మొత్తంలో రైతు అందర్నీ ఏకం చేసి ఉద్యమాన్ని ఉద్రుత్వం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, డిమాండ్ చేయడం జరిగింది.ఈ సమావేశంలో %CPI (ML%) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ. లాల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి .బ్రహ్మానందం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట అక్టోబర్ 30 (జనం సాక్షి)**
నర్సంపేట మియోజవర్గంలోని నెక్కొండ, చెన్నారావుపేట, నర్సంపేట మండలాలలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పర్యటించారు.
తుఫాన్ ప్రభావంతో నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరగడంతో బాధితులను కలిసి వారికి భరోసా కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా పంట నష్టం తీవ్రంగా జరిగిందని, అధికారులను పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి త్వరితగతిన నివేదిక అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అదే విధంగా పలు రోడ్లు కూడా వర్షాలకు దెబ్బతిన్నాయని వాటి మరమ్మత్తులకు కూడా ప్రతిపాదనలు సిద్ధ చేయాలని అధికారులను ఆదేశించినట్లుగా తెలిపారు. త్వరలో వరంగల్-నర్సంపేట రహదారిని నాలుగు వరుసల రోడ్డుగా అభివృద్ధి చేయనున్నట్లుగా తెలిపారు. అదే నర్సంపేట-నెక్కొండ, నెక్కొండ-కేసముద్రం,నర్సంపేట -గూడూర్ రోడ్డులను కూడా10 మీటర్ల వెడల్పు తో మంజూరు చేయనున్నట్లు తెలిపారు.అకాల వర్షానికి నష్టపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఇల్లు కోల్పోయిన. గొర్రెలు చనిపోయిన బాధితులను కూడా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు

# అన్ని గురుకులాలకు కామన్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 30(జనం సాక్షి):**తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టీఎస్ యూటీఎఫ్) రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం మహబాద్ లోని మహాత్మా జ్యోతిభాపూలే బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తేలుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి మాట్లాడుతూ బి.సి గురుకుల సొసైటీలలో హాలిడే మరియు రెగ్యులర్ డ్యూటీల విషయంపై ఈ నెల 28వ తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల అమలును వెంటనే నిలిపివేయాలనీ , ప్రత్యేక కేర్ టేకర్లను , వార్డెన్లను నియమించకుండా ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లను కేర్ టేకర్ల పేరుతో నైట్ డ్యూటీలు వేయడం మరునాడు మధ్యాహ్నం ఒంటి గంట వరకు డ్యూటీ చేయమనడం చాలా దారుణమని అన్నారు . ఇప్పటికైన ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి విముక్తి కల్పించాలని , ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు లేనిచో పోరాట కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. అలాగే అశాస్త్రీయమైన టైమ్ టేబుల్ ను సవరించాలనీ, అన్ని గురుకులాలకు సొంత భవనాలను నిర్మించి, తగిన మౌలిక సదుపాయాలను కల్పించాలనీ అన్నారు.,అన్ని గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలనీ. అన్ని గురుకులాలను కలిపి కామన్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలనీ, గురుకుల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులకు గెజిటెడ్ హోదా కల్పించాలనీ, గురుకుల సిబ్బందికి పే ప్రొటెక్షన్, పారిటీ స్కేల్స్ ను వర్తింపజేయాలి., నైట్ కేర్ డ్యూటీ చేసిన ఉపాధ్యాయులకు సీసీఎల్ ను వర్తింపజేయాలనీ, పదవి విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులను గురుకుల అధికారులు గా నియమించరాదనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా కార్యదర్శి బి హరి నాయక్, మండల అధ్యక్షులు ఎం కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా సుదర్శన హెూమము

**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 30 ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంక టేశ్వర స్వామి దేవస్థానములో గురువారం శ్రవణా నక్షత్రము సుదర్శన హెూమము మాస కళ్యాణ ము పురస్కరించుకొని ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీస్వామివారి మాసకల్యాణం హెూమము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహిం చారు.వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు , ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్,గోలి రాశేఖర్ , వేముల వెంకటేశ్వర్లు, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగా చార్యులు, కృష్ణమాచార్యులు అన్నప్రసాద దాతలు లక్ష్మణ్ రావు - ప్రభావతి, రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బం ది విశాల్, ,మహేష్, కృష్ణ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు తక్షణమే నష్ట పరిహారాన్ని అందించాలి



**నల్లబెల్లి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారాన్ని అందించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. తుఫాను కారణంగా మండలంలో భారీ వర్షం కురిసి చేతికొచ్చిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలు నీట మునిగి రైతులకు తీరని నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన పంటలను వ్యవసాయ,రెవిన్యూ అధికారులతో అంచనా వేయించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులను గుర్తించి వారి జాబితాను విడుదల చేయాలన్నారు. ఎకరా వరి పంటకు రూ.25 వేలు, మొక్కజొన్న, పత్తి పంటకు రూ.50 వేలచొప్పున నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, జిల్లా నాయకుడు బచ్చు వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి, కార్యదర్శి బూర కృష్ణ, మండల నాయకులు ఓల్లె పర్వతాలు, బొట్ల ప్రతాప్, నాగిరెడ్డి రాజిరెడ్డి, బూత్ అధ్యక్షుడు ఉట్కురి చిరంజీవి, నాయకులు సాగర్ ,దేవేందర్ ,మధుకర్ ,వినయ్ పాల్గొన్నారు.

# విద్యుత్ పునరుద్ధరణ పనుల పరిశీలన

## విద్యుత్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ ఐఏఎస్ కర్నాటి వరుణ్ రెడ్డి



**గూడూరు,అక్టోబర్30(జనంసాక్షి):**మేంథా తుఫాన్ కారణంగా నిలిచిపోయిన విద్యుత్ పనులు తిరిగి పునరుద్దరించటంతో ఆ పనులను పరిశీలించిన చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఐపిఎస్ కర్నా టి వరుణ్ రెడ్డి.బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు గూడూరు మండలంలో వరదలకు దెబ్బతిన్న మెంథా తుఫాన్ కారణంగా గూడూరు మండలంలో 33 కెవి,మరియు 11 కెవి,ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.విద్యుత్ పునరుద్ధరీకరణ పనులను సూపరింటెండింగ్ ఇంజనీర్ పి.విజయేందర్ రెడ్డి,డివిజనల్ ఇంజనీర్ హీరాలాల్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు.గూడూరు మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరా పునరుద్ధరించబడిందని ఎడిఇ కవిత,సబ్ ఇంజనీర్ లక్ష్మణ్ తెలిపారు.మెంథా తుఫాన్ కారణంగా విద్యుత్ పునరుద్దరణ కోసం గూడూరు మండల సిబ్బంది అందరూ అందు బాటులో ఉండి విద్యుదీకరణ పనులను పరిశీలించారని,ఇది మెంథా తుఫాన్ ప్రభావం కారణంగా విద్యుత్ దెబ్బతిందని, మరమ్మతులలో పాల్గొన్న సిబ్బందిని అందరిని అభినం దించారు.అదేవిదంగా వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తి చేయడానికి విలువైన సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెనింగ్ ఇంజనీర్ విజేంద్రరెడ్డి,డివిజనల్ ఇంజనీర్ హీరాలాల్,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్కవిత, సబ్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బందిపాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం

## బెల్లంపల్లి ఎంపీడీఓ మహేందర్



**బెల్లంపల్లి, అక్టోబర్ 30, (జనంసాక్షి)**తనపై వచ్చిన ఆరో పణలు అవాస్తవమని బెల్లంపల్లి ఎంపీడీఓ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28న దుగుట భార్గవ్ తీవ్రమైన జ్వరం, తలసేమియా, జాండీస్తో మరణించడం చాలా బాధాకరమని అన్నారు. భార్గవ్ మృతికి ప్రగాఢ సంతాపం తెలుపుతున్నానని పేర్కొన్నారు. దుగుట భార్గవ్ అంత్యక్రియలకు వెళితే నాపై భౌతికదాడికి సిద్ధంగా ఉన్నా రని తెలిసి మార్గమధ్యంలో తిరిగి కార్యాలయంకు చేరుకు న్నానన్నారు. దుగుట భార్గవ్ అనారోగ్యంతో చనిపోయాడనే విషయాన్ని అన్ని దినపత్రికల్లో ప్రచురించారు. కానీ కొందరు వ్యక్తులు ఈజీఎస్ ఈసీ అనిల్ కుమార్, టీఏ సుధాకర్, మాజీ ఎంపీటీసీ ముదిమ దుగుల మహేందర్, గోమాస శ్రీకాంత్ అనే వ్యక్తుల సహాయ సహకారాలతో వ్యక్తిగత కక్షలను దృష్టిలో ఉంచుకొని భార్గవ్ మరణానికి ఎంపిడివో బాధ్యుడు అని దుష్ప్రచారం చేస్తూ, సామాజిక మాధ్యమాలలో లేనిపోని ఆరోపణలు చేస్తూ అవాస్తవాలు మాట్లాడుతున్నారన్నారు. దీనికి గల కారణం ముదిమడుగుల మహేందర్ కు వరుసకు తమ్ముడైన జనుగూరు సతీష్ అనే వ్యక్తికి 145 వర్క్ సైన్ బోర్డ్స్ ఒక్కొక్క సైన్ బోర్డ్ కు 4000 రూపాయలు చొప్పున 5 లక్షల 80000 రూపాయలు ఈసీ అనిల్ కుమార్, టిఏ సుధాకర్ ఈజీఎస్ నుంచి చెల్లింపు చేశారు. ఈనెల 21, 22న క్షేత్రస్థాయిలో పరిశీలించి, పని ప్రదేశంలో ఉండాల్సిన సైన్ బోర్డులు లేవు కదా పని జరగకుండా డబ్బులు ఎలా డ్రా చేశారో వివరణ ఇవ్వమని ఒక మెమో ఇచ్చానని వివరించారు. దీంతో వాళ్ల అవినీతి బండారం బయటపడినందుకు తనను ఈ విధంగా ఇబ్బందులపాలు చేసేలా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. పైన తెలిపిన వ్యక్తులు ఆరోపించిన ఆరోపణలు అవాస్తవమని, కార్యాలయం అనేది ఒక కుటుంబం లాంటిదని, అందులో పని చేసే ప్రతి ఉద్యోగి కుటుంబ సభ్యులుగా భావిస్తానని అన్నారు. తన 38 ఏళ్ల సర్వీసులో ఇలాంటి కక్ష పూరితమమయిన, . రేపు రాష్ట్రస్థాయి సోషల్ ఆడిట్ ఉందని, క్షేత్రస్థాయిలో లోటుపాట్లు ఉన్నట్లయితే సర్దిద్దుకోమని, రికార్డులు కూడా సరిదిద్దు కోమని సూచనలు జారీ చేశానని తెలిపారు. పాలన సంబంధిత వ్యవహారంలో మాత్రమే మెమో ఇవ్వనే తప్ప ఎలాంటి దురుద్దేశంతోనే గాని, కక్ష సాధింపు చర్యలో భాగంగా గాని నేను సిబ్బందికి మెమో ఇవ్వలేదన్నారు. డబ్బులు అడిగినట్లు చేసిన ఆరోపణల్లో కూడా ఎలాంటి వాస్తవం లేదని వివరణ ఇచ్చారు.

# శాలువాతో సన్మానం శుభాకాంక్షలు తెలిపి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి

**మహా ముత్తారం అక్టోబర్ 30 (జనం సాక్షి)**
మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలనూతనగా బాధ్యతలు స్వీకరించిన మండల అభివృద్ధి అధికారి నిశాంత్ ను మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించిన. శుభాకాంక్షలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంట్ల దేవేందర్ రెడ్డి తెలియజేశారు.



## పదవి రమణ ఉద్యోగికి ఘన సన్మానం



**మహదేవపూర్ అక్టోబర్ 30 (జనంసాక్షి):** డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పంచాయతీరాజ్ శాఖ మల్హార్ రావు సబ్ డివిజన్లో విధులు నిర్వహించిన శేషగిరి రావు గురువారంరోజున మహదేవపూర్ పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో పదవీరమణ పొందినారు.పదవిరమణ పొందినడి ఈ శేషగిరిరావు ,దంపతులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోటరాజబాబు. మాజీ ఎంపీపీ పంతగాని సమ్మయ్య. శాలువతోసన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు అధికారులు. మాట్లాడుతూప్రతి ఉద్యోగి పదవీరమణకాక తప్పదని, మలహర్రావు మహా ముత్తారం మండలాలోని నాయకులకు అధికారులకు కాంట్రాక్టర్లకు ప్రజలకు మమేకముగా ఉండి ఈ ప్రాంతంలో డిప్యూటీ ఇంజనీర్ చాలా సంవత్స రాలుగా విధులు నిర్వహించి ఇక్కడనే పదవీ విరమణ అయినందున మీకు మీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మీరు విశ్రాంతి తీసుకుని ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్సీ. ఈ ఈ. వెంకటేశ్వర్లు. మహదేవపూర్ డిప్యూటీ ఇంజనీర్ సాయిలు. డి ఈ రవీందర్. ఏఈ శ్రీనివాస్ రెడ్డి. రిటైర్డ్ అశోక్. కాంట్రాక్టర్లు. గంట దేవేందర్ రెడ్డి. కుంభం శ్రీరామ్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి లింగ మల్ల శారద దుర్గయ్య. మాజీఎంపీపీ రాణిబాయి. పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖాన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం మానుకోవాలి

### హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్



**మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మహబూబాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో బతికున్న వ్యక్తిని మార్చురీలో ఉంచారంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఖండిం చారు. వివరాల్లోకి వెళ్తే చిన్న గూడూరు మండలం, జేయ్యారం గ్రామానికి చెందిన బెగ్గర్ రాజు అనే వ్యక్తి భారీ వర్షంలో రోడ్డుపైన పడి ఉండగా, మానవత్వంతో మార్చురీ సెక్యూరిటీ సిబ్బంది వెంకటయ్య ఆయనను గుర్తించి వెంటనే ఆస్పత్రికి తరలించారు. నడవలేని స్థితిలో ఉండటంతో మొదట దగ్గర్లో ఉన్న బెంచ్‌పైకి చేర్చి, అనంతరం వార్డుకు షిఫ్ట్ చేశారని తెలిపారు. ఈ సంఘటనను కొంతమంది వక్రీకరించి ప్రభుత్వ దవాఖాన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని డాక్టర్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లాభాల కోసం ప్రభుత్వ ఆస్పత్రులపై బురదజల్లే ప్రయత్నాలు చేయకండి. పేద ప్రజల దేవాలయాలైన ఈ దవాఖా నలను రాజకీయాల బలి పీఠం చేయొదని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఐకెపి సెంటర్ ను సందర్శించిన రైతు సంఘం నాయకులు

**బచ్చన్నపేట అక్టోబర్ 30 (జనంసాక్షి):** మండలంలోని కొడవటూరు గ్రామంలో ఐకెపి సెంటర్ ను సందర్శించిన బచ్చన్నపేట రైతు సంఘం మండల కమిటీ ఉపాధ్యక్షులు మిన్నలాపురం ఎల్లయ్య.బుధవారం తుఫాన్ వర్షానికి వడ్లు తడిసి ముద్దయినాయి కావున ప్రభుత్వం పారుబాయిల్డ్ బిల్లులకు వడ్లు తూకము చేసి ఏ షరతు లేకుండా పంపిలని ప్రభుత్వాన్ని కోరారు మెంత తుఫాన్ అకాల వర్షాలకు వరి చేలు పత్తి చేలు వర్షాలకు పాడైపోయినాయి తక్షణమే ప్రభుత్వ అధికారులు ప్రతి గ్రామ గ్రామాన ఏవో విలేజి ఈవోలు సందర్శించి పంట నష్టాన్ని పరిశీలించి ఎకరానికి వారికి 40 వేల రూపాయలను రైతులకు అందించాలి అలాగే పత్తికి కూడా ఎకరానికి 60 వేల నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం ఉపాధ్యక్షులు రైతు సంఘం ఉపాధ్యక్షులు మినలాపురం ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగట్టు నర్సింలు. దండగుల శ్రీనివాస్. యాత్ర కిషన్.గంగా రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లాలో అత్యధిక అత్యధికంగా 415.5 మిల్లీమీటర్ల వర్షపాతం

- అత్యల్పంగా 80 మిల్లీమీటర్ల వర్షపాతం
- కెవికె సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ బిందు మాధురి

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంఘం ఆధారంగా తెలంగాణలోనీ వరంగల్ జిల్లాలో అత్యధికంగా 415. 5 మిల్లీ మీటర్లు అత్యల్పంగా 80 మిల్లీ మీటర్ల వర్షపాతం వివిధ మండలాలలో కురిసిందనీ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డా. బిందు మాధురి తెలిపారు. మండలాల వారిగా చూస్తే అత్యధిక వర్షపాతం పర్వతగిరి (415.5 మి.మీ.), నెక్కొండ (358.5 మి.మీ.), ఖిల్లా వరంగల్ (347.3 మి.మీ.), సంగెం (332.8 మరియు 310.5 మి.మీ.), వర్ధన్నపేట (324.0 మి.మీ.) మండలాలలో నమోదైందని తెలిపారు. మధ్యస్థ స్థాయి వర్షపాతం వరంగల్ (275.5 మరియు 249.3 మి.మీ.), రాయపర్తి (252.3 మి.మీ.), చెన్నారావుపేట (255.3 మి.మీ.), గీసుగొండ (267.0 మరియు 256.8 మి.మీ.) మండలాలలో నమోదైందని అలాగే తక్కువ వర్షపాతం ఖానాపూర్ (222.8 మి.మీ.), పర్వతగిరి (213.3 మి.మీ.), నర్సంపేట (151.3 మి.మీ.), నల్లబెల్లి (110.8 మరియు 80.8 మి.మీ.), దుగ్గొండి (110.8 మి.మీ.) మండలాలలో నమోదైందని పేర్కొన్నారు.



ఈ వర్షపాతం వలన వరంగల్ జిల్లాలో వరి, మక్కజొన్న, పత్తి పంటలు తీవ్రమైన నష్టాన్ని కలిగించాయని. అన్ని రకాల ప్రధాన పంటలో సుమారుగా 50 శాతం కంటే ఎక్కువగా పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక నివేదికల ఆధారంగా తెలుస్తుందని అలాగే పూర్తిస్థాయి నష్టం లెక్కించవలసి ఉన్నదని తెలిపారు.

## హనుమకొండ జిల్లాలో 229.6 ఎంఎం వర్షపాతం నమోదు

- భీమదేవరపల్లి మండలం లో అత్యధిక వర్షపాతం
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడి

**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 30 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లాలో ఈ నెల 29న ఉదయం 8:30 నుండి 30వ తేదీ గురువారం 8:30 గంటల వరకు 229.6ఎంఎం వర్షపాతం నమోదయిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. జిల్లాలో కురిసిన వర్షపాతం, వరద ప్రభావం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ గురువారం వెల్లడించారు. హనుమకొండ జిల్లాలోని భీమదేవరపల్లి మండలంలో 390.6 ఎంఎం, వేలేరు 313.8 ఎంఎం, కాజీపేట 313.6 ఎంఎం, ధర్మసాగర్ 312.8 ఎంఎం, హనుమకొండ 310.8ఎంఎం, ఎల్కతుర్తి 295.4 ఎంఎం, హసన్ పర్తి 252.4ఎంఎం, ఐనవోలు 208.4 ఎంఎం వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు. జిల్లాలో 920 చెరువులకు గాను 500 చెరువులు మత్తడి పోస్తున్నట్లు పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఐనవోలు మండలం కొండపర్తి లో ఒకరు, భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఒకరు మరణించారని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో రెండు గేదెలు, మూడు ఆవులు, వేలేరు మండలంలో ఎద్దు, ధర్మసాగర్ మండలంలో రెండు గేదెలు, ఆరు ఆవులు మృతి చెందాయని తెలిపారు. ముంపు ప్రభావం ఉన్న కాలనీల నుండి 896 మంది ని ఖాళీ చేయించి 12 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు. ఇందులో కాజీపేట ప్రగతినగర్‌లోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలకు చెందిన 156మంది విద్యార్థులను మడికొండలోని రెసిడెన్షియల్ బాలికలు, బాలుర పాఠశాలల్లో చేర్పించినట్లు తెలిపారు . జిల్లాలో వరి పంట 33 348 ఎకరాలు, పత్తి 750 ఎకరాలు, మొక్కజొన్న 620 ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు.



సహాయక చర్యల్లో డీఆర్ఎఫ్ 27 మంది సభ్యులు, ఆరు బోట్లు, ఎస్డిఆర్ఎఫ్ 30 మంది సభ్యులు, ఒక బోటు, ములుగు నుండి ఎస్ డి ఆర్ ఎఫ్ 69మంది సభ్యులు, రెండు బోట్లు ఈ సహాయక చర్యల్లో పాల్గొం టున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపు తొమ్మిది వేల మందికి ఆహార ప్యాకెట్లు, తాగునీటి సరఫరా బోట్లు, డ్రోన్స్ ద్వారా వరద ముంపు ప్రాంతాలు, పునరావాస కేంద్రాలలో పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వివరించారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన వరంగల్ కమిషనర్



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు నిట్ట మునిగిన ప్రాంతాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. గురువారం నగరంలోని పలు కాలు లేని సందర్శించి సిబ్బందికి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో గృహ నిర్బంధమైన ప్రజల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలన్నారు. అధికారులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే స్పందించాలని కోరారు.



## టీచర్స్, ఆయాలు సమయపాలన పాటించాలి మల్లేశ్వరి



**చిట్యాల, అక్టోబర్ 30(జనంసాక్షి):** అంగన్వాడీ టీచర్స్, ఆయాలు సమయపాలన పాటించాలని జిల్లా మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని నైన్పాక సెక్టార్ ఒడితల అంగన్వా డి కేంద్రంలో సూపర్వైజర్ జయప్రద ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి హాజరై మాట్లాడారు. టీచర్స్ , ఆయాలు సమయ పాలన కచ్చితంగా పాటించాలని తెలిపారు. ప్రీ స్కూల్ కార్యక్రమాల్ని ఆట, పాట, కథల ద్వారా నేర్పించి, మెనూ ప్రకారం పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారం అందజేయాలని పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఇద్దరు పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ లక్ష్మి, ఉమాదేవి, సుజాత పాల్గొన్నారు.

## నాచారం గ్రామంలో కార్డెన్ సర్చ్

### కాటారం డిఎస్పి సూర్యనారాయణ



**మల్హార్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారవద్దని కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జున రావు అన్నారు. భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు గురువారం మల్హార్ రావు మండలంలోని నాచారం గ్రామంలో కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ సూర్యనారాయణ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా గుర్తుతెలియని కొత్త వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలపై జిల్లా కలెక్టర్ సమావేశం



ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి): జిల్లాలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన ఈ ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్స్, అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో సెల్ టవర్స్ ఏర్పాటు చేయడం ద్వారా డిజిటల్ క్లాసులు, ఆన్లైన్ పాఠాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో భాషా, గణిత నైపుణ్యాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శుక్రవారం రేపు సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "నేషనల్ యూనిటీ డే" నిర్వహించి, "నశా ముక్త భారత్" ప్రతిజ్ఞను విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది అందరూ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థికి హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని, సుమారు 480 మంది విద్యార్థులకు %=దీూఖ% టీమ్‌ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా స్థాయి కమిటీ నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫర్ ట్రైబల్ స్టూడెంట్స్ (NESTS) మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ, డిఆర్డీఓ రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి నరేందర్ రాథోడ్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, భూగర్భ జలశాఖ అధికారి శ్రీవల్లి, EMRS ప్రిన్సిపాల్స్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్లక్ష్యం

- బ్రతికున్న వ్యక్తిని మృతుడని మార్చురీలో వదిలేసిన డాక్టర్ లపై చర్యలు తీసుకోవాలి
- ఎల్. హెచ్. పి.ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్



**మహబూబాబాద్, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఘోర నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. చిన్న గూడూరు మండలం జయారం గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి నిన్న అపస్మారక స్థితిలో ఆస్పత్రికి చేరుకోగా, సంబంధిత వైద్యులు మరియు పేషెంట్ కేర్ సిబ్బంది అతని బీపీ, పల్స్ లాంటి ప్రాథమిక పరీక్షలు చేయకుండానే అతడిని మృతుడిగా భావించి మార్చురీకి తరలించారు. రాత్రంతా మార్చురీలో ఉన్న రాజు ఉదయం మార్చురిలో కనడడంతో బయటకు వచ్చిన ఘటన ఆస్పత్రి వైఫల్యాన్ని బహిర్గతం చేసింది. ఈ నేపథ్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ ఆస్పత్రికి చేరుకుని రాజును పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "జీవించి ఉన్న వ్యక్తిని మృతుడిగా ప్రకటించడం అనేది వైద్యరంగంపై మచ్చ. నిర్లక్ష్యంగా వ్యవహరించిన సూపరిండెంటు మరియు సంబంధిత వైద్యులను తక్షణమే సస్పెండ్ చేయాలి" అని డిమాండ్ చేశారు. పేషెంట్ కేర్, సెక్యూరిటీ, శానిటేషన్, వాచ్‌మెన్ వంటి సేవలను నిర్వహిస్తున్న ప్రైవేట్ ఏజెన్సీని వెంటనే రద్దు చేయాలని, లేదంటే వందలమంది సభ్యులతో ఆస్పత్రి ఎదుట ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యుత్ సిబ్బందిని అభినందించిన


## సిఎండి. కర్నాటి వరుణ్



**నర్సంపేట అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా నిన్న కురిసిన అతి భారీ వర్షాల నేపథ్యంలో ఎన్పీడీసియల్ పరిధిలో విద్యుత్ స్థంబాలు ,లైన్లు , ట్రాన్స్ఫార్మర్లు నేలకొరిగాయనీ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి . బుధవారం తెలిపారు .విద్యుత్ సరఫరా పరిస్థితులను, పునరుద్ధరణ చర్యలను నేరుగా క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి నర్సంపేట డివిషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఇంజినీర్లు, సిబ్బందితో నేరుగా మాట్లాడి ఫీడర్లు, సబ్‌స్టేషన్ల స్థితిని అడిగితెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయం జరిగిన ప్రాంతాలలో నిన్న రాత్రి నుండి పునరుద్ధరణ తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు నిరంతర అప్రమత్తతతో పని చేయాలని సూచించారు. బ్రేక్ డౌన్ బృందాలు వర్షా ప్రభావిత ప్రాంతాల్లో రాత్రింబవళ్ళు పనిచేస్తూ, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కృషి చేస్తున్న తీరును అభినందించారు . ఎటువంటి విద్యుత్ సమస్యల కైనా 1912 లో సంప్రదించాలని పేర్కొన్నారు .

# మొంథా తుఫానుతో బాధిత రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట అక్టోబర్ 30 (జనంసాక్షి):** ముంథా తుఫాన్ బాధిత అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం డివిజన్లోని పంటలు నష్టపోయిన తీరును పరిశీలించారు. అనంతరం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆర్డీవో ఉమారాణి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు మండలాల్లో తుఫాన్ వల్ల నష్టపోయిన వరి పత్తి మిర్చి. మొక్కజొన్న పంటలను పరిశీలించినట్లు వారు పేర్కొన్నారు. అధికారులు నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన తెలిపారు. పూర్తిగా నేలమట్టమైన 40 ఇళ్లకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపారు అదే విధంగా గొర్రెలు 30 దాకా చనిపోయినట్టు అధికారికంగా నివేదిక వచ్చినంక వారికి కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన తెలిపారు 300 కోట్లతో రోడ్లు సీసీ మర్మతు కోసం నివేదిక పంపించినట్టు తెలిపారు46 కోట్లతో బ్రిడ్జిలు నిర్మించడం కోసం నివేదిక ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమతంగా ఉండాలని కోరారు.

# నాణ్యమైన పత్తి పంటకు రైతులకు మద్దతు ధర లభిస్తుంది

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్30,(జనంసాక్షి):** నాణ్యమైన పత్తి పంటకు రైతులందరికీ ప్రభు త్వం నిర్ణయించిన మద్దతు ధర లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి కేదార్నాథ్ జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి, రైతుల ఖాతాల్లో డబ్బులు తక్షణమే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాకు రూ. 8,110 మద్దతు ధరను అందించనున్నట్లు తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.

**రైతులకు ఇబ్బందులు కలగకూడదు: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

పత్తి పంట అమ్మకంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. తేమ నిర్ధారణ పారదర్శకంగా జరగాలని, రైతులు ప్రభుత్వ మద్దతు ధరకే పంటను అమ్మాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, జిల్లా అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైంది

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్,అక్టోబర్ 30 (జనంసాక్షి):** జిల్లాలో పంట ధాన్యాల కొనుగోలు ప్రక్రియను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 317 వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించామని అన్నారు. నేటి వరకు జిల్లాలో 10 సోయాబీన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మొక్కజొన్న కేంద్రాలను ప్రారంభించడంతోపాటు, ఈరోజు వరకు మొత్తం 29 వేల100 క్వింటాళ్ల మొక్కజొన్న పంటను రైతుల నుంచి కొనుగోలు చేశామని తెలిపారు. వివిధ ఏజెన్సీల ద్వారా అన్ని పంటల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. రైతులు తమ పంటను ప్రభుత్వం నిర్దేశించిన తేమశాతం వచ్చాక అమ్మాలని తెలిపారు. దీని ద్వారా ప్రభుత్వ అందించే పూర్తి మద్దతు ధర అందుతుందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుని నష్టపోవద్దని కలెక్టర్ తెలిపారు.

# ఉన్న ఐకెపి సెంటర్లు ను పరిశీలించిన

## మార్కెట్ కమిటీ చైర్మన్

### రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం



**జనగామ ప్రతినిధి, అక్టోబర్ 30(జనంసాక్షి):** నిన్నటి రోజున కురిసిన భారీ వర్షానికి జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న ఐకెపి సెంటర్లలో తడిసిన ధన్యం పరిశీలించి ఐకెపి నిర్వాహకులతో మాట్లాడి త్వర త్వరగా వడ్లను లిఫ్టింగ్ చేయాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరారు. అదేవిధంగా రైతులకు మళ్లీ వర్షం వస్తే ఏ విధంగా ఉండాలని తగు జాగ్రత్తలు తెలుపుతూ రైతులు ఆధార్యపడొద్దని అన్నారు .రైతులకు మేము అండగా ఉంటాం,ఎక్కడ రైతుకి ఇబ్బంది కలగనియొద్దని అధికారులను కోరారు. వారి వెంట ఏడిఈ అపర్ణ, ఏఎంసి ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్ కుమార్, ఏఈఓ అనిల్, సిసి వెంకటేశ్వర్లు, ఏ ఎం సి సూపర్వైజర్ శ్రీనివాస్ , ఐకెపి నిర్వాహకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధిత రైతాంగానికి ఎకరాకు 25 వేల నష్టపరిహారం అందించాలి

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 30 (జనంసాక్షి):** మొంథా తుఫాన్ మూలంగా నష్టపోయిన రైతాంగాన్ని, ప్రభుత్వం వెంటనే ఆదుకోని ఎకరాకు 25 వేలరూపాయల నష్టపరిహారం అందివ్వాలని బిఆర్ఎస్ నాయకులు, దుగ్గొండి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో నష్టపోయిన వరి ,పత్తి అరటి తోటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు, ఎన్నారై ప్రతినిధి శానబోయిన రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, అన్నదాతలకు అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉండి నష్టపరిహారంపై అధికారులతో సర్వే నిర్వహించి బాధిత రైతాంగానికి పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.గత రెండు రోజులుగా మొంథా తుఫాన్ మూలంగా కురుస్తున్న అకాల వర్షాల మూలంగా వరంగల్ జిల్లాలో, దుగ్గొండి మండలములో నష్టపోయిన పత్తి, మొక్కజొన్న, వరి రైతాంగాన్ని ఆదుకోవాలని, అలాగే తడిసినధాన్యాన్ని,మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలా ధ్వారా కొనే విధంగా చెర్యలు చేపట్టాలని పత్తిని ఎలాంటి గ్రేడ్ లేకుండా సీసీఐ ధ్వారా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చెయ్యాలి అని మండల పార్టీ అధ్యక్షులు సుఖినే రాజేశ్వర్ రావు



డిమాండ్ చేశారు.మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు భారీ వర్షాల మూలంగా మండలములోని తిమ్మంపేట గ్రామములో దెబ్బ తిన్న పంట చేనులను మండల, గ్రామ పార్టీ బృందముతో క్షేత్ర స్థాయి పర్యటన చేసి రైతులకు భరోసా నిచ్చారు. తుఫాన్ మూలంగా గత రెండు రోజులుగా వరంగల్ జిల్లాలో,దుగ్గొండి మండలం లో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా రైతులు అరుకాలం శ్రమించి కష్టపడి తాము వేసిన పంటలు మొక్కజొన్న, పత్తి, వరి, పంటలను చేతికి వచ్చే సమయంలో ఈ తుఫాన్ మూలంగా పంటలు మొత్తం దెబ్బతిన్నది. వరి పంట మొత్తం కోత దశకు వచ్చిన ఈ సందర్భంలో నేల వాలిపోయి పూర్తిగా వరి పంట ధ్వంసం అయిపోయినది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంటలు నష్టపోయిన రైతుల పంటలను యుద్ధ ప్రాతిపదికగా సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు వేసి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి, గత కెసిఆర్ ప్రభుత్వములో నష్టపరిహారం క్రింద రాజకీయాలకు అతీతంగా నష్ట పోయిన ప్రతి రైతుకు 10, వేల రూపాయల చొప్పున పరిహారం పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణి చేయడం జరిగిందని వారు తెలిపారు. అప్పటి కంటే ఇప్పుడు డబల్ నష్టం వాటిల్లిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నష్టపోయిన రైతంఘానికి నష్ట పరిహారం అందించి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యూత్ కన్వీనర్ శానబోయిన రాజుకుమార్, మాజీ ఎంపీపీ కాట్ల భద్రయ్య, మండల నాయకులు తోటకూరి రాజు,గుండెకారి రంఘూరావు బూంపెల్లి రజినీకర్, పార్టీ సీనియర్ నాయకులు అనుమాండ్ల సమ్మిరెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ధోనపాటి జెనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్,%రాజు% వైస్ ఛైర్మెన్ సింగతి కార్తీక్, మోహన్ రావు,మాజీ ఉప సర్పంచ్ గిన్నె భాస్కర్, బీరం ప్రభాకర్ రెడ్డి, తోటకూరి రమేష్,మాజీ వార్డ్ మెంబర్ తెప్పే శంకర్, తోటకూరి శ్రీనివాన్, అక్కపెల్లి సాంబశివుడు, సాడారవు రవికుమార్,దండు రాజు తోటకూరి మల్లేశం, గంగాడి శ్రీనివాస్ రెడ్డి,రొట్టె రాజేందర్,జన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి పంపిణీ

- **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య**




**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** నిరుపేద, అర్హులైన రేషన్ కార్డుదారులకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని, నవంబర్ 1వ తేదీ నుండి చౌక ధరల దుకాణాలలో రేషన్ కార్డుదారులకు నాన్ ఓవెన్ సంచి అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా రేషన్ సన్న బియ్యం కొరకు ఒక వేలిముద్ర, నాన్ ఓవెన్ సంచి కొరకు ఒక వేలిముద్ర ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. ఏ చౌక ధరల దుకాణంలో రేషన్ కార్డు కలిగి ఉన్నారో అక్కడ మాత్రమే వేలిముద్రతో నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడుతుందని, పోర్టబిలిటీ విదానం ద్వారా ఇతర షాపులలో రేషన్ బియ్యం పొందే వారికి నాన్ ఓవెన్ సంచి ఇవ్వబడదని, రేషన్ కార్డుదారులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.



## జీపీ నిర్మాణానికి భూమి పూజ

**మహదేవపూర్, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూరారం గ్రామపంచాయతీ నూతనభవన నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులద్వారా 20 లక్షల రూపాయలు నిధులుమంజూరు చేసినారు. మంజూరైన భవన నిర్మాణానికి గురువారం రోజు సూరారం గ్రామ శాఖఅధ్యక్షులు,చల్లరమేష్ రెడ్డి. ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, ములకల శ్రీనివాస్, నాగుల బాపురెడ్డి, చల్ల మహేష్, చల్ల చిన్నన్న,చుక్క మల్లయ్య, దుర్గయ్య, చినోళ్ళ రాములు, ఓడేటి రాజిరెడ్డి, రత్న లచ్చిరెడ్డి, నాగుల నారాయణ, కాంట్రాక్టర్ రమేష్ ,కార్యదర్శి అంజలి, కారోబార్ రాజమౌళి, పూజారి వంగల సత్యనారాయణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆనారోగ్యాపాలై వ్యక్తి మృతి

**ఆత్మకూరు, అక్టోబర్ 30 (జనం సాక్షి):** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి అనారోగ్యానికి గురైన తనుగుల ప్రభాకర్ మృతి చెందినట్టు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన తనుగుల ప్రభాకర్ ఇటీవలే జరిగిన రోడ్డు ప్రమాదంలో అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యులు వివరణ కోరగా ఇటీవలే జాతీయ రహదారి (163) పై ఇండియన్ ఓవర్సెస్ బ్యాంకు ఎదుట గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో అప్పటి నుండి తనుగుల ప్రభాకర్ అనారోగ్యనికి గురై మరణించడని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేసారు.ఇప్పటికైన అధికారులు తనుగుల ప్రభాకర్ కుటుంబానికి న్యాయం చేయాలనీ వేడుకుంటున్నారు.

# అన్నదాత ఆగమాగం

అనే యువకుడు తన అమ్మమ్మ ఊరు తమ్మడపల్లికి వెళుతుండగా గూడూరు చెరువు అలుగు పోస్తుండగా పక్క నుంచి మోటార్ సైకిల్పై వెళు తుండగా ప్రమాదవశాత్తు జారిపడగా గ్రామస్తులు. పంచాయతీ కార్యదర్శి లిం గయ్య కాపాడగా, ఆయువకుడి మోటార్ సైకిల్ నీటి ప్రవాహంలో కొట్టుకపోయింది. ఏది ఏమైన యువకుడిని కాపాడడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.



**అన్నదాతను ఆదుకుంటాం : ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి**

మండలంలోని పలు గ్రామాల్లో మొంథా తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులకు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని అన్నారు. పంటలు నష్టపోయిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యాం తడవడంతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వర్షానికి కూలిన ఇండ్లు, వరి ధాన్యం, పత్తి పంటలను అధికారులు సర్వే చేసి ఆం చనాలు చేయాలని సూచించారు. విష్ణుపురి గ్రామంలోని కాలనీలోకి నీరు రావడంతో గురువారం ఎమ్మెల్యే సందర్శించి పరిశీలించారు. అదే విధంగా రోడ్లను కూడా పరిశీలించినట్లు తెలిపారు. ఆమె వెంట తహసీల్దార్ నాగేశ్వరచారి, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు రవీందర్, వెం కటేశ్వరచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## పాతముగ్దుంపురంలో లెవెల్ కాజ్వే వద్ద పెరిగిన వరద ఉధృతి

- **నర్సంపేట నెక్కొండకు నిలిచిన రాకపోకలు...**
- **వరద ఉధృతికి కోతకు గురైన పాపయ్యపేట ప్రధాన రహదారి..**
- **ఇబ్బందులు పడ్డ వాహనదారులు, ప్రయాణికులు...**



చెన్నారావుపేట, అక్టోబర్ 30 (జనం సాక్షి): మొంత తుఫాన్ ప్రభావం కారణంగా బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షంతో వరద ఉధృతి ఒక్కసారిగా పెరిగింది. దీంతో గురువారం తెల్లవారుజామున నుండి చెన్నారావుపేట మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామ శివారులోని చెన్నారావుపేట నెక్కొండ నర్సంపేట కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న లో లెవెల్ కాజ్వే పై నుండి వరద నీళ్లు భారీగా ప్రవహించాయి. దీంతో నెక్కొండ నర్సంపేటకు రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపుగా ఎవరు వెళ్లకుండా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు సిబ్బందితో ట్రాక్టర్లు, భారీ కేడ్లను అడ్డుగా పెట్టారు. అలాగే పాపయ్యపేట గ్రామంలోని ఊర చెరువు వరదనీటితో నిండి ఉధృతంగా ప్రవహించడంతో తిమ్మరాయన పహాడ్ పాపయ్యపేట గ్రామాల మధ్య ప్రధాన రహదారి కోతకు గురైంది. దీంతో వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో అటువైపుగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాల్సినవారు కోనాపురం మీదుగా లింగాపురం, అడవి రంగాపురం, చాపల బండ, గిర్ని బావి మీదుగా వెళ్లారు. పాపయ్యపేట, బోజేరువు గ్రామాల మీదుగా వెళ్లాల్సిన వారు జల్లి, ఎల్లయ్యగూడెం మీదుగా ఇబ్బందులు పడుకుంటూ వెళ్లాల్సి వచ్చింది.

## మొంత తుఫాన్ తో మృతి చెందిన 25 గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి..

- **పంటలు నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలి...**
- **గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్...**



చెన్నారావుపేట, **అక్టోబర్ 30(జనం సాక్షి):** మొంత తుఫాన్తో చనిపోయిన 25 గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామాలలో భారీ వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ అన్నారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూరిపల్లి గ్రామంలోని బోళ్ల కుమారస్వామి గొర్రెల మేత కోసం అడవికి వెళ్లగా మొంత తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షం కారణంగా పక్కనే ఉన్న చెరువు మత్తడి ఎక్కువ కావడంతో అడవిలోనే గొర్రెలను వదిలి వేయగా కురిసిన భారీ వర్షానికి 25 గొర్రెలు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.2 లక్షల 50 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గ్రామాలలో భారీ వర్షం కారణంగా పంటల నష్టాన్ని అంచనా వేసి పత్తి, వరి, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ. 20వేల నష్టపరిహారంను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.వివిధ రూపాల్లో నష్టపోయిన ప్రజానీకానికి నష్టపరిహారం అంచనా వేసి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...

**పెద్దవంగర అక్టోబర్ 30(జనం సాక్షి) :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మొంథ తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల తీవ్రతతో పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెద్దవంగర మండల కేంద్రం నుండి ఉప్పరిగూడెం వైపుకు వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు పొంగి రహదారిపైకి ప్రవహించడం వల్ల వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.. ఈ పరిస్థితి గురించి సమాచారం అందుకున్న యశస్విని రెడ్డి, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.